నోట్స్

# భాగం -4 : SSA, RTEలో సమాజ భాగస్వామ్యానికై నిబంధనలు

**నిర్మాణం**

4.0 పరిచయం

4.1 అభ్యాసనా లక్ష్యాలు

4.2 విద్యలో సమాజ భాగస్వామ్యం

4.3 సర్వశిక్షా అభియాన్ పరిచయం (SSA)

- 4.3.1 పాఠశాల ఆర్థిక భావన
- 4.3.2 RTE/RTEలో సమాజ భాగస్వామ్యం
- 4.3.3 సమాజ భాగస్వామ్య ఆవశ్యకత
- 4.3.4 విద్యలో సమాజ కృషి
- 4.3.5 సంబంధిత విద్యాప్రణాళిక, అభ్యసన సామగ్రి తయారీ
- 4.3.6 సమస్యలను గుర్తించి, పరిష్కారాలు ఇవ్వడం

4.4 సమాజ భాగస్వామ్యం ద్వారా విద్య ఎలా మెరుగుపడుతుంది?

4.5 గ్రామ విద్యా కమిటి (VECs)

4.6 పాఠశాల నిర్వహణా కమిటీ (SMC)/తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల అసోసియేషన్

- 4.6.1 SMC/PTA కీలక బాధ్యతలు

4.7 వివిధ రాష్ట్రాల్లో సమాజ భాగస్వామ్యం కోసం చేపట్టిన చర్యలు

4.8 సారాంశం

4.9 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

4.10 సంప్రదింపు గ్రంథాలు

4.11 అభ్యసన కృత్యాలు

నోట్స్

## 4.0 పరిచయం

సార్వత్రిక ఎలిమెంటరీ విద్యా ప్రణాళిక, అమలు, పర్యవేక్షణలో, సమాజ భాగస్వామ్యం ముఖ్య కేంద్రిక జోక్యంగా భావించవచ్చు. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యకు బాలల హక్కు చట్టం 2009లో వివిధ కీలక వాటాదారుల అర్థవంతమైన భాగస్వామ్యానికి నిబంధనలు ఏర్పాటు చేసింది. ప్రత్యేకంగా విద్యలో పంచాయితీరాజ్ సంస్థలు తల్లిదండ్రులు, విద్యార్థులు, జనసమూహాలు వీటిలో వాటాదారులు. విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయడంలో సర్వశిక్షా అభియాన్ ఒక ప్రాముఖ్యంగల సాధనంగా ఉండి, గ్రామ/వార్డు, బ్లాక్, క్లస్టర్, పాఠశాల స్థాయిలలో కచ్చితమైన నిర్మాణాలను, ఏర్పాటు చేసి విద్యాకార్యక్రమాల్లో పాల్గొనేలా వారికి బాధ్యత నిచ్చింది. సామాజికంగా మినహాయింపుగల వ్యక్తులకు, సమూహాలకు విద్యావసతులను, అందుబాటును కల్పించి, ఆశావహ సామాజిక మార్పు తేవడానికి సమాజ భాగస్వామ్యం అనివార్యం. సమాజం పిల్లలను బడికి తేవడానికి ప్రచారాలను ఏర్పాటు చేస్తుంది.

ముందు భాగంలో మీరు సమాజం భావనను తెలుసుకున్నారు. ఈ భాగంలో సమాజం వివిధ విద్యాకృత్యాలలో ఎలా పాల్గొంటుందో తెలుసుకుంటారు. ఈ భాగంతో విద్యలో సమాజ భాగస్వామ్య స్థానిక స్థాయిలో వెనుకబడ్డ పిల్లలకు అందుబాటు, ఏర్పాట్లలో పాలుపంచుకునే అంశాలు గమనిస్తారు. సర్వశిక్షా అభియాన్‌లో బాలల విద్యా హక్కు చట్టం నిబంధనలను పరిశీలిస్తారు.

## 4.1 అభ్యసనా లక్ష్యాలు

ఈ అధ్యాయాన్ని అధ్యయనం చేసిన తర్వాత మీరు

- విద్యలో సామాజిక భాగస్వామ్య ప్రాముఖ్యతను విశదీకరిస్తారు.
- RTE నేపథ్యంలో వివిధ స్థానిక, క్షేత్రస్థాయి సంస్థలు, గ్రామ విద్యా కమిటీ, PTA, SMCల పాత్రను గుర్తిసారు.
- విద్యలో ప్రణాళిక రచన, నిర్వహణల్లో సమాజ సభ్యుల సహాయాన్ని విశ్లేషిస్తారు.
- పాఠశాల కార్యక్రమాల తయారీ, అమలులో సమాజ భాగస్వామ్యాన్ని అర్థవంతంగా ఉపయోగించడంలో విజయాన్ని పొంది కొన్ని అనుభవాల ద్వారా ఉపాధ్యాయుల అభ్యసనాన్ని చర్చిస్తారు.

## 4.2 విద్యలో సమాజ భాగస్వామ్యం

పాఠశాలను ప్రారంభించడానికి సమాజంలో సభ్యులు భూమిని విరాళంగా ఇస్తున్నారనే విషయాన్ని మీరు వినే ఉంటారు. కొన్ని సమాజాలు వారి వ్యవసాయ ఉత్పత్తిని పాఠశాలలకు పంపుతాయి. ఇప్పటికి పాఠశాలకు కావల్సిన పాత్రలు, డెస్కులు, కంప్యూటర్, వంటివి కార్పొరేట్ వ్యవస్థ లేదా సమాజం ఇవ్వడం మనకు తెలుసు. కొంతమంది తల్లిదండ్రులు ముఖ్యంగా తల్లులు పాఠశాలకి వెళ్ళి వృత్తిపర నైపుణ్యాలైన పెయింటింగ్, క్రాఫ్టపని నేర్పిస్తారు. సమాజ భాగస్వామ్యం అంటే తల్లిదండ్రుల,

నోట్స్

సమాజ సభ్యులు నాణ్యత పెంచడానికి పాఠశాల నిర్వహణ, ప్రణాళికల్లో బాధ్యత పంచుకోవడమే మీకు తెలుసా? విద్యలో సమాజ భాగస్వామ్యం ప్రధానంగా రెండు విధాలుగా జరుగుతుంది. అనియత, నియత పద్ధతులు.

**అనియత :** అనియత విధానంలో స్థానిక సమాజం విద్యా ప్రయత్నంలో పాల్గొనడం పాఠశాల భవన నిర్మాణానికి స్థలం ఇవ్వడం, స్థానికంగా దొరికే నిర్మాణ సామగ్రి ఇవ్వడం. 1950, 60వ దశకాల్లో తమిళనాడులో విద్యకోసం సమాజ భాగస్వామ్యాన్ని సమన్వయపరచడం జరిగింది. విద్యాసంస్థలో అవసరాలను తీర్చడానికి ధనరూపేణా, వస్తురూపేణా స్థానిక సమాజం ఎనలేని కృషి చేసింది.

**నియత :** నియత సమాజ భాగస్వామ్య విధానంలో గ్రామ పంచాయితీ, గ్రామ విద్యాకమిటీ/ వార్డుకమిటీల ద్వారా జరుగుతుంది. SSA క్రింద వివిధ కమిటీలు PTA, VEC, SMC, SHG లకు ప్రత్యేక విధులను ఇచ్చి పర్యవేక్షణా, పాఠశాల పాలనా, నిర్వహణల్లో భాగస్వాముల్ని చేసారు.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 1**

1. రెండు విధాల సమాజ భాగస్వామ్యాన్ని వివరించండి.

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

2. భూమిని విరాళంగా ఇవ్వడం నియత సమాజ భాగస్వామ్యమా లేదా అనియత భాగస్వామ్యమా?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

3. పాఠశాల అభివృద్ధి నిర్వహణ కమిటీ నియత భాగస్వామ్యమా లేక అనియత భాగస్వామ్యమా?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

4. మీ సమీప పాఠశాలకు వెళ్లి సమాజం అందిస్తున్న సేవను తెలుసుకోండి.

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

## 4.3 సర్వశిక్షా అభియాన్ (SSA) పరిచయం

SSA లో సమాజ భాగస్వామ్యం తెలుసుకునే ముందు మనం సంక్షిప్తంగా SSA కార్యక్రమాల మిషన్‌ను చర్చిద్దాం.

సార్వత్రిక ఎలిమెంటరీ విద్యను సాధించడంలా భారత ప్రభుత్వ ప్రధాన కార్యక్రమం సర్వశిక్షా అభియాన్. SSA 2001లో ప్రారంభించారు. ఉచిత నిర్బంధ విద్యకు బాలల హక్కు చట్టం 2009 ఏప్రిల్ 2010లో అమల్లోకి వచ్చింది, SSAని ఒక సాధానంగా మలచుకుంది.

దేశంలోని 1.1 మిలియన్ ఆవాసాల్లో ఉంటున్న 192 మిలియన్, పిల్లల అవసరాలు తీర్చడానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో SSA అమలు చేయబడుతుంది.

పాఠశాలలు లేని ఆవాసాల్లో కొత్త పాఠశాలలను తెరవడం, పాఠశాలలు ఉన్న ప్రాంతాల్లో భవన నిర్మాణాలను, పాఠశాల వసతులను, తరగతి గదులు, త్రాగునీరు, మరుగుదొడ్లు మెరుగుపరచడం. జీవన నైపుణ్యాలతో కూడిన నాణ్యతగల విద్యను SSA అందజేస్తుంది. SSA ప్రత్యేకంగా బాలికల విద్య, ప్రత్యేక అవసరాలుగల పిల్లల విద్యపై దృష్టి కేంద్రీకరించింది.

SSA సమాజాన్ని ఒక వాటాదారుగా భావించి పాఠశాల ఆధారిత జోక్యాలను ప్రోత్సహిస్తుంది. ఎలిమెంటరీ పాఠశాలల్లో పంచాయతి రాజ్ సంస్థలను, పాఠశాల నిర్వహణ కమిటీని, గ్రామ/పట్టణ విద్యాకమిటీని, PTA, MTA లను సమన్వయపరచి నిర్వహణను సాగిస్తుంది.

**కేస్ అధ్యయనం - 1 - SSA, సమాజం**

వివిధ రాష్ట్రాలు ఇచ్చిన నివేదికల ప్రకారం సమాజం పాల్గొనడం ద్వారా SSA కార్యక్రమాలు ప్రభావవంతమైనవిగా మనకు తెలుస్తున్నది. అన్ని పౌర సంబంధ పనులలో సమాజ సభ్యులు పాల్గొనేలా చేసి వాటాదారులుగా మార్చడం జరిగింది. నిర్మాణపనులైన తరగతిగది నిర్మాణం, ప్రహరీగోడ, వంటశాల పై కప్పు వంటివి గ్రామ విద్యాకమిటీ/పాఠశాల నిర్వహణాకమిటీల పర్యవేక్షణలో జరుగుతాయి. స్థానికంగా దొరికే వస్తువులను ఉపయోగించడం ద్వారా రాష్ట్రాలు నిర్మాణ ధరను తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నాయి.

### 4.3.1 ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు చట్టం - 2009

భారతీయ విద్యాచరిత్రలో ఒక మైలురాయి అయిన ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009, ఏప్రిల్ 2010లో అమల్లోకి వచ్చింది.

**విద్యాహక్కు చట్టం 2009 ముఖ్య లక్షణాలు**

- 6 - 14 సం॥లోపు గల పిల్లలందరికీ విద్యను ప్రాథమిక హక్కుగా, ఎలిమెంటరీ విద్యలో కనీస ప్రమాణాలను నెలకొల్పింది ఈ చట్టం.

నోట్స్

- బాలలందరకూ ప్రభుత్వ పాఠశాలలు ఉచిత విద్యను ఇవ్వాలి. సమానావకాశాలను కల్పించడానికై పాఠశాల విద్యను ఉచితంగా అందజేయాలి. ఎలిమెంటరీ విద్య కొనసాగించి పూర్తిచేయడానికి డబ్బు ఒక ఆటంకం కారాదు.
- చట్టం అమల్లోకి వచ్చిన మూడు సం॥లలోపు రాష్ట్రం పాఠశాలను అందివ్వాలి. అన్ని నివాసిత ప్రాంతాల పిల్లలకు ప్రాథమిక పాఠశాల 1కి.మీ. దూరంలో, ప్రాథమికోన్నత పాఠశాల 3కి.మీ. దూరంలో ప్రారంభించాలి.
- ప్రైవేట్ పాఠశాలల్లో 25% సీట్లు పేద కుటుంబాల వారికి కేటాయించాలి.
- ఎలిమెంటరీ విద్య అంటే 8వ తరగతి పూర్తయ్యే వరకు, బోర్డు పరీక్ష రాసే అవసరాన్ని లేకుండా పిల్లలకు సదుపాయం కలుగజేసింది.
- వయస్సుకు సరిపోయే తరగతిలో చేరి, సరైన విధంగా పాఠశాల విద్యను పూర్తిచేసే విధంగా చట్టం వసతి కల్పించింది.

  ఉదా : 9 సం॥ల పిల్లవాడు పాఠశాల నుండి డ్రాపవుట్ అయితే, 4వ తరగతిలో చేర్పించవచ్చు. అలాగే 4వ తరగతిలో సరిగా పాఠశాలను చదివేలా ప్రత్యేక శిక్షణ/బ్రిడ్జికోర్సులను ఇప్పించాల్సి ఉంటుంది.
- పాఠశాలలో అవసరం మేరకు ఉపాధ్యాయులు ఉండాలి. ప్రాథమిక దశలో ప్రతి 30 మంది పిల్లలకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి.
- బాలురకు, బాలికలకు విడిగా మరుగుదొడ్ల సౌకర్యం ఉండాలి.
- పాఠశాలలు, నిర్వహణా కమిటీ ఆధ్వర్యంలో ఉంటాయి.
- RTE చట్టం ప్రకారం అందుబాటు అంటే, కేవలం భౌతిక అందుబాటు మాత్రమే కాక సామాజిక అందుబాటు అని అర్థం అంటే కుల, మత, జాతి, లింగ, ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరికీ పక్షపాతం లేకుండా అందుబాటుని అందజేయడం RTE లక్ష్యం.
- పాఠశాల మ్యాపింగ్‌లో, సామాజిక మ్యాపింగ్‌నుకూడా జతపరచాలి. అంటే ఏ సామాజిక ఆర్థిక స్థాయి నుండి, వెనుకబడిన సముదాయాల నుండి పిల్లలు నమోదవుతున్నారో తెలుసుకోవాలి. సమాజం, ఇతర స్వచ్ఛంద సంస్థల సహాయంతో ఈ పిల్లల నేపథ్యాలను గుర్తించాలి. వివిధ మురికివాడలు, గ్రామాలు, అనాథ శరణాలయాలు వీధిలో ఉండే పిల్లలను పాఠశాలవైపు తెచ్చే ప్రయత్నాలు చేయాలి.

పాఠశాల వదిలివేసిన పిల్లలను ఆనవాలు పట్టడం చాలా క్లిష్టమైన పని. కారణం, సముదాయం లోపల, బైట వలసలు వెళ్ళటం, ఇటువంటి పిల్లలను గుర్తించి నమోదుచేయడం ఒక కష్టతరమైన పని. ఎక్కువ శాతం పిల్లలు వీధులపైనే ఉంటారు, వారికి తల్లిదండ్రులతో ఎటువంటి బంధమూ

ఉండదు. అటువంటి పిల్లలను గుర్తించి పాఠశాలలో నమోదు చేయడం చాలా క్లిష్టమైన పని. చుట్టుపక్కల ఉండే సమాజ సభ్యులు ఈ పిల్లల వివరాలు గ్రామ విద్యా కమిటీకి అందజేయాలి. కొన్నిగ్రామాల్లో SHG సమూహాలు ఈ బాధ్యతను స్వీకరించాయి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 2**

1. SSA ఎపుడు ప్రారంభించారు?

   ......................................................................................

   ......................................................................................

   ......................................................................................

2. SSA ఉద్దేశ్యం ఏమిటి?

   ......................................................................................

   ......................................................................................

   ......................................................................................

3. SSA ముఖ్య కృత్యాలు ఏవి?

   ......................................................................................

   ......................................................................................

   ......................................................................................

4. సమాజ భాగస్వామ్యాన్ని పెంచడానికి RTE/SSA సృష్టించిన నిర్మాణాలేవి?

   ......................................................................................

   ......................................................................................

   ......................................................................................

5. RTE చట్టం 2009 ముఖ్య లక్షణాలు ఏవి?

   ......................................................................................

   ......................................................................................

   ......................................................................................

### 4.3.2 RTE/SSA ల క్రింద సమాజ భాగస్వామ్యం

ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాచట్టం 2009ని అమలుపరచేందుకు SSA ఒక వాహనంగా

నోట్స్

పనిచేస్తుంది. 6 – 14 సం॥లోపు పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్య అందించడానికి రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతగా చట్టం చేశారు. విద్యా పరిపాలనా, నిర్వహణలో తల్లిదండ్రుల, సమాజసభ్యుల బాధ్యతను చట్టపరం చేసారు. RTE చట్టాన్ని అమలుపరచే దిశలో PTA, MTA, గ్రామవార్డు, విద్యా కమిటీలు, పంచాయతీరాజ్ సంస్థలు, సభ్యులను పాల్గొనేలా సర్వశిక్షా అభియాన్ ప్రయత్నిస్తుంది.

## 4.3.3 సమాజ భాగస్వామ్య ఆవశ్యకత

మీరు గమనించినట్లైతే సమాజం ఆసక్తితో విద్యావ్యవస్థలో పాల్గొంటే విద్య పుస్తకాలకే పరిమితం కాదు. పిల్లలు పుస్తక జ్ఞానానికి పరిమితమవకుండా నిత్యానుభవాలను జీవితంలో జ్ఞానాన్ని పొందడానికి తద్వారా సరళమైన పద్ధతిలో నేర్చుకుంటారు. అంతేకాక స్థానిక ప్రజల సమస్యలను కూడా త్వరగా గుర్తించే అవకాశం ఉంది. పాఠశాలలను తెరవడానికి ఏ ప్రాంతం అనువుగా ఉంటుందో గ్రామ విద్యాకమిటీ సూచిస్తుంది. పాఠశాలలో ఉన్న రిపేరు పనులు తెలుసుకుంటుంది. ఉపాధ్యాయులు నిత్యం పాఠశాలకు సమయానుసారంగా వస్తున్నారా? బోధన సరిగా జరుగుతుందా? అవి పర్యవేక్షణ చేస్తుంది. తరగతిగదులు సరిపోయే విధంగా ఉన్నాయా? కిక్కిరిసి ఉన్నాయా? వంటి అంశాలను కమిటీ గమనిస్తుంది. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు సక్రమంగా సమయానికి పంపిణీ అవుతున్నాయా, మధ్యాహ్నభోజన పథకం నిత్యం అమలౌతుందా వంటివాటిపై పర్యవేక్షణ చేస్తారు. భోజనం నాణ్యంగా ఉందా లేదా అని స్వయంగా వెళ్ళి, తెలుసుకోవచ్చు. పాఠశాలకు రాని పిల్లల ఇండ్లకు వెళ్ళి కారణాలు తెలుసుకోవచ్చు. సంక్షిప్తంగా చెప్పాలంటే సమాజం పాల్గొనడం ద్వారా విద్యలో నాణ్యత, పిల్లలందరూ పాఠశాలలో ఉండేలా ఉపయోగపడుతుంది.

RTE/SSA చెప్పినట్లుగా సమాజ భాగస్వామ్యం ద్వారా విద్యలో నాణ్యతను పెంచడం, అందుబాటు, పరిమితిని పెంచడం, స్థానిక సమస్యలకు అనుగుణ్యమైన అంశాలను గుర్తించడం, ఔపయోగిక పాఠ్యప్రణాళికను, అభ్యసనా సామగ్రిని తయారుచేయడం, వాటాదారుతనాన్ని వృద్ధి చెందించడం, స్థానిక జవాబుదారీతనాన్ని పెంచడం, వెనుకబడ్డ వర్గాలను చేరుకోవటం, ఇతరత్రా వనరుల సమీకరణ, సంస్థాగత సామర్థ్య పెంపుదల వంటి అంశాలు చర్చించబడి అమల్లోకి వచ్చాయి.

వివిధ పరిశోధనా అధ్యయనాలు గ్రామీణ, పేద, వెనుకబడ్డ, మురికివాడల్లో నివసించేవారు, పాఠశాలల్లో నమోదు కారు, ఒక వేళ అయినా మధ్యలోనే వదిలివేస్తారు, పాఠశాలలో ఉన్నా ఏమీ నేర్చుకోరని ఘంటాపథంగా చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజలు ముఖ్యంగా వెనుకబడ్డ కులాలు, జాతులు, మహిళలు, విద్యాభివృద్ధిలో పాల్గొంటే పై సమస్యలను అధిగమించగలం. ఎందుకంటే ఈ వర్గాల సమస్యలు వాటి పరిష్కారమార్గాలు తెలుసుకోవడం సులువౌతుంది. అలాగే ప్రభుత్వం కూడా సరైన జోక్యం కలగజేసుకుంటుంది. క్లుప్తంగా, విద్యాకార్యక్రమాల్లో సమాజ భాగస్వామ్యం క్రింద మార్గాల ద్వారా ఉపయోగపడుతుంది.

- విద్యావ్యవస్థను ప్రభావపరిచే ఆర్థిక, మానవ, వస్తు వనరులను పెంచవచ్చు.



నోట్స్

- సమాజంలో ఉన్న జనాభా ముఖ్యంగా వెనుకబడ్డ వర్గాల అవసరాలు, సమస్యలు, ఆశయాలు, ఆసక్తులకు అనుగుణంగా విద్యావ్యవస్థను సమన్వయ పరచవచ్చు.
- భాగస్వామ్యం ద్వారా విద్యాసంస్కరణల్లో సమాజాన్ని ప్రముఖంగా ఉపయోగించి, ఒక మంచి సాధనంగా ఉపయోగించవచ్చు.
- ఉపాధ్యాయులను బాధ్యతాయుతంగా, హెచ్చరికతో ఉండేటట్లు ప్రజాభాగస్వామ్యం చేస్తుంది.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 3**

**ఈ కింది ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చిన స్థలంలో రాయండి**

1. విద్యలో ప్రజా భాగస్వామ్య ఆవశ్యకతను తెలియజేయండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 4.3.4 విద్యలో సమాజ సహకారం

RTE, SSA సరైన విధంగా అమలుపరచడానికి సమాజసభ్యులు వివిధ మార్గాల ద్వారా అంటే ఆర్థికంగా, విద్యా విషయకంగా, పాలనాపరంగా వారి సహకారాన్ని అందజేయవచ్చు. పాఠశాల, ఉపాధ్యాయుల విద్యాకృత్యాలను పర్యవేక్షించడానికి సమాజం ఒక కాపలాదారులాగా వ్యవహరిస్తుంది.

ఇపుడు మనం సమాజం ఏవిధంగా సహకరించగలదో చర్చిద్దాం.

**సమాజం, ఒక కాపలాదారు/ఒత్తిడి సమూహం**

పాఠశాలలోని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల పనితీరును సమాజం పర్యవేక్షిస్తుంది. క్రింది ఉదాహరణలో ఒక ప్రధాన ఉపాధ్యాయుని బదిలీని ఆపడంలో ఒక ఒత్తిడి సమూహంలా ఎలా పనిచేసిందో చూద్దాం.

**కేస్ అధ్యయనం - 2 : సమాజం - ఒక ఒత్తిడి సమూహం**

హర్యానా, జింద్ జిల్లాలోని, ధంతన్ సాహిబ్ గ్రామంలో, పాఠశాలపై సమాజ సభ్యుల బలమైన ప్రభావం గమనించవచ్చు. సమాజ సభ్యులు, పాఠశాలకు మధ్య మంచి సమన్వయం కలిగేలా ప్రయత్నించిన ప్రధాన ఉపాధ్యాయులైన శ్రీమతి జ్యోతి షోకంద్ వివిధ వ్యూహాల ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించగలిగారు. నమోదు పెంచే కార్యక్రమాలు, నిత్యం SMC సమావేశాలు మొదలైన వాటి ద్వారా సమాజ భాగస్వామ్యంలో ఒక నాయకత్వాన్ని వహించారు. నిత్య పర్యవేక్షణ, పర్యటన ద్వారా గ్రామ సభ్యులు ఉపాధ్యాయుల గైర్హాజరును తగ్గించడంలో కాపాలాదారుగా వ్యవహరించారు.

వీటి ఫలితంగా పాఠశాలలో నమోదు శాతం గణనీయంగా పెరిగింది. ప్రధానోపాధ్యాయుల జోక్యంతో సమాజ సభ్యులు గణితం, విజ్ఞానశాస్త్రం, ఆంగ్లం బోధించడానికి పారాటీచర్లను నియమించి వేతనాన్ని పంచాయతీ ద్వారా ఇప్పించారు. గ్రామంలోని ఇతర తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే నమోదు చేయడం వల్ల గ్రామంలోని ప్రైవేట్ పాఠశాల చాలా నష్టపోయింది. వారికున్న రాజకీయ బలంతో వారు ప్రధాన ఉపాధ్యాయురాలిని వేరే గ్రామానికి బదిలీ చేసేలా చర్యలు తీసుకున్నారు. కానీ గ్రామసభ్యులు స్థానిక ఎమ్మెల్యేపై ఒత్తిడిని తెచ్చి బదిలీని మాన్పించారు. ఈ సంఘటన సభ్యుల పాత్ర ఎంత చక్కగా విద్యాసమస్యలను పరిష్కరించిందో తెలియజేస్తుంది.

మూలం : కమలేష్, పిహెచ్.డి. విద్యార్థి, క్షేత్రపరిశీలన నుండి.

**సమాజం – వనరుగా పాత్ర**

విద్యా ప్రక్రియను వృద్ధిచెందేలా, తమ పిల్లలు విద్యను సరిగా పొందే విధంగా తల్లిదండ్రులు తమ వంతు సహాయాన్ని అందించడానికి సుముఖంగా ఉంటారని మీరు గమనించే ఉంటారు. ఎక్కడైతే ఉపాధ్యాయుల గైర్హాజరు, పిల్లల అభ్యసనా పురోగతి సరిగా లేదో అప్పుడు సమాజ సభ్యులు వ్యవస్థను పర్యవేక్షించి, సమీక్షించి సమస్యను పరిష్కరించాలి. ఉపాధ్యాయుల సమయ పాలనను, తరగతి బోధనను సరిగా చేసేలా సమాజం బాధ్యత వహించాలి.

సందర్భానుసారంగా అవసరం ఏర్పడినపుడు తల్లిదండ్రులు విషయ నిపుణులుగా వ్యవహరించి పిల్లలకు పాఠాలు నేర్పించాలి. తమకు తెలిసిన నైపుణ్యాలను పిల్లలకు నేర్పించాలి.

క్రింది ఉదాహరణ ద్వారా సభ్యులు ఏ విధంగా పాఠశాలకు సహాయపడగలరో చూద్దాం.

**కేస్ అధ్యయనం – 3 : ఆచరణాత్మక నైపుణ్యాలు ఇవ్వడంలో సమాజ పాత్ర**

సైకిల్ పనిచేసే పద్ధతిని అవగాహన చేసుకోవడం కొన్ని పాఠశాలల్లో ఒక కృత్యంగా ప్రవేశపెట్టారు. అందరు ఉపాధ్యాయులకు సైకిల్ తొక్కడం వచ్చినా, పనిచేసే విధానాన్ని వివరించలేకపోయారు. స్థానిక సైకిల్‌మెకానిక్‌ను పాఠశాలకు ఆహ్వానించారు. వారు సైకిల్ భాగాలను, పనిచేసే విధానాన్ని చక్కగా విశదీకరించి చూపారు. ఉపాధ్యాయులకే అతను ఉపాధ్యాయుడైనాడు. ఈ ప్రయోగం వచ్చి ఇతర పాఠశాలల్లో కూడా చేపట్టారు. తద్వారా తల్లిదండ్రులు పాఠశాలల్లో వైవిధ్యమైన అభ్యసనా అనుభవాలను ఇవ్వగలరని నిరూపించబడింది.

## 4.3.5 సంబంధిత విద్యాప్రణాళిక, అభ్యసన సామగ్రి తయారీ

ఔపయోగిక విద్యాప్రణాళికను, అభ్యసనా సామగ్రిని పెంపొందించడం. తల్లిదండ్రులు, సమాజ సభ్యులు విద్యాప్రణాళిక తయారీలో పాల్గొన్నపుడు ఆ విద్యాప్రనాళిక ఎంతో సరళంగా ఆసక్తికరంగా ఉంటుందని మీరు గమనించే ఉంటారు. వీరు పాల్గొనడం మూలంగా విద్యాప్రణాళిక, అభ్యసనా సామగ్రి పిల్లల నిత్యజీవిత అంశాలను ప్రతిబింబిస్తాయి. పాఠ్యపుస్తకాల్లో నేర్చుకునే అంశాలు వారికి ముందుగా తెలిసిన విషయాలతో జోడిస్తే అభ్యసనం మరింత సరళమౌతుంది.

నోట్స్

క్రింది ఉదాహరణల్లో సమాజ సభ్యుల జోక్యాన్ని స్పష్టంగా గమనించవచ్చు.

### కేస్ అధ్యయనం - 4 : తల్లిదండ్రులచే కృత్యాధార బోధన

మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా, ఘోట్‌కిండి, భండ్రాలో బాలవిజ్ఞాన ఉత్సవ్‌ను నిర్వహించారు. పిల్లల తల్లిదండ్రులు ముఖ్యంగా తల్లులు ఈ ఉత్సవాన్ని నిర్వహించడంలో ఉత్సాహాన్ని కనబరిచారు. చిత్రలేఖనం, బంక మట్టితో బొమ్మలు, కుట్టుపని మొదలైన నైపుణ్యాలను కనబరచడం కాకుండా వాటిని పిల్లలకు నేర్పించారు. వారు ఎంతో ఆనందంగా కృత్యాధార పాఠాలను పిల్లలకు బోధించారు.

వ్యవసాయ రంగం, పంటల సంబంధిత అభ్యసనాలకి సంబంధించి, పాఠ్యపుస్తకాలలో ఉన్న సమాచారం చాలా తక్కువగా ఉందని ఉపాధ్యాయులు భావించారు. అంతేకాక పాఠ్యపుస్తకంలోని వ్యవసాయం, పంటల శైలి, వారి ప్రాంతానికి సంబంధించినది కాదని గుర్తించారు. అందుకే ఎవరైతే పిల్లల తల్లిదండ్రులు వ్యవసాయదారులో వారి సహాయాన్ని తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. కొందరు ఉపాధ్యాయులు వ్యవసాయదారులైన తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించారు. మరికొందరు క్షేత్రపర్యటనల ద్వారా పిల్లలను వ్యవసాయక్షేత్రాలకు తీసుకువెళ్ళారు. రెండు పద్ధతుల్లో పిల్లలు వ్యవసాయదారులైన తల్లిదండ్రులను ఇంటర్వ్యూ చేసి, పరిశీలన ద్వారా క్షేత్రస్థాయిలో అనుభవ పూర్వకంగా నేర్చుకున్నారు. తద్వారా తల్లిదండ్రులకు, పాఠశాలకు మధ్య అనుబంధం ఏర్పడింది.

## 4.3.6 సమస్యలను గుర్తించి, పరిష్కారాలు ఇవ్వడం

విద్యాసమస్యలను గుర్తించడంలో, కారణాలను తెలుసుకోవడంలో సమాజ సభ్యులు సహాయపడగలరు. ఉదా : తక్కువ నమోదు, డ్రాపవుట్లు, చదువులో వెనుకబడటం. చాలా ప్రాంతాలలో తల్లిదండ్రులు, సమాజ సభ్యులు, పాఠశాలకు వెళ్ళని పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో నమోదుచేయడంలో సహాయపడతారు.

**మీ ప్రగతి సమీక్షించుకోండి - 4**

1. సమాజ సభ్యులు వివిధ మార్గాలలో ఏవిధంగా సేవ చేస్తారో వివరించండి.

   ..............................................................................................

   ..............................................................................................

   ..............................................................................................

2. విద్యాప్రణాళిక తయారుచేయడంలో తల్లిదండ్రులు, సమాజసభ్యులు పాల్గొనాలా? మీ అభిప్రాయం రాయండి.

   ..............................................................................................

   ..............................................................................................

   ..............................................................................................

## 4.4 సమాజ భాగస్వామ్యం ద్వారా విద్య ఎలా మెరుగుపడుతుంది?

క్రింది ఉదాహరణ ద్వారా విద్యానిర్వహణలో ప్రజాభాగస్వామ్యం మెరుగైన మార్పును తీసుకువచ్చినట్లుగా మనం ఇప్పుడు తెలుసుకుందాం.

**కేస్ అధ్యయనం - 5 : వనరుల సమీకరణ - సమాజ భాగస్వామ్యం**

చిత్రదుర్గం జిల్లా, మల్కలమూరు తాలుకా, కొండ్లపల్లి, ఏ.కె.కాలనీ పాఠశాల, బలహీన వర్గాల పిల్లలకోసం ఏర్పాటు చేయబడింది. అన్నీ ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే కనీస వసతులు లేకుండా, ఎక్కువ పిల్లలతో, తరగతులు, ఆటస్థలం లేదు, అధిక శాతం డ్రాపవుట్లు వంటి లక్షణాలు ఉన్న పాఠశాల. పంచాయతీ స్థాయిలో ఒక శిక్షణా కార్యక్రమానికి హాజరైన తరువాత పాఠశాల కమిటీ సభ్యులు వెంటనే జిల్లా పంచాయతీకి వెళ్ళి పాఠశాల అభివృద్ధికై తమ ఆలోచనలను తెలియజేస్తారు. వెంటనే వారు మరమ్మత్తులకై రూ. 24000 లు మంజూరు చేసారు. ఆపై తాలుకా పంచాయతీని సందర్శించి తరగతి గదుల నిర్మాణంపై అడిగితే ఒక తరగతి గదిని SSA నిధుల ద్వారా నిర్మించారు. తమ సంఘసభ్యుల సహకారంతో రూ. 5000 సమీకరించి గ్రామ పంచాయతీ వారు పాఠశాలలో ఒక నీటి తొట్టెను నిర్మించారు. ప్రజల నుండి వచ్చిన ఆర్థికసాయంతో మరుగుదొడ్లు నిర్మించారు. పాఠశాల కమిటీ సభ్యులు పాఠశాల నుండి డ్రాపవుట్లను తిరిగి పాఠశాలలో పునఃనమోదు చేయించడంలో కూడా కృతకృత్యులయ్యారు (పాఠశాల నిర్వహణా కమిటీ - RTE చట్టం 2009 - దయారామ్ ద్వారా చెప్పబడిన "కర్ణాటక ఎలిమెంటరీ విద్య, పౌరుల జోక్యం, ప్రజాయత్న అనుభవంలో ఇవ్వబడింది.

పై ఉదాహరణ ద్వారా విద్యా విధానాలను వివిధ మార్గాల ద్వారా ప్రజాభాగస్వామ్యం నిర్వహణను తెలుసుకోవచ్చు. RTE, SSA ద్వారా ఇవ్వబడ్డ మరికొన్ని మార్గాలు.

- పాఠశాల బయట ఉన్న పిల్లలను గుర్తించడంలో సహాయం
- అందరు పిల్లల నమోదు, వ్యవస్థలో వారు కొనసాగేట్లు చూడడం.
- విద్యా ప్రయోజనాలు, నమోదుకై ప్రచారం
- పాఠశాలలకు ఆర్థిక సాయాన్ని పెంపొందించడం.
- పిల్లల హాజరు, పూర్తిస్థాయి విద్యాపూర్తిని నిర్దేశించడం.
- పాఠశాల వసతులను నిర్మించడం, మరమ్మత్తులు చేయడం.
- ఉపాధ్యాయ నియామకం, సహకరించడం.
- పాఠశాల వాతావరణం, షెడ్యూళ్ళను గురించి నిర్ణయించడం
- ఉపాధ్యాయ హాజరు, విద్యాబోధనను పర్యవేక్షించడం.
- పాఠశాల నిర్వహణకు పాఠశాల విద్యాకమిటీల ఏర్పాటు

- పాఠశాల సమావేశాలకు హాజరై పిల్లల అభ్యసనా పురోగతి గమనించడం
- నైపుణ్యాలను, స్థానిక సంస్కృతి సమాచారాన్ని ఇవ్వడం
- పిల్లల చదువులో సహాయం చేయడం
- బాలికల చదువును సమర్థించడం, ప్రచారం చేయడం
- పాఠశాల కాలెండరును తయారుచేయడం
- పాఠశాలను నిర్వహించడానికి బడ్జెట్ తయారుచేయడం
- బ్లాకు, జిల్లా పాఠశాలకు మధ్య సమన్వయం.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 5**

1. RTE లో చెప్పబడినట్లుగా సమాజం పాల్గొనే వివిధ విద్యాకార్యక్రమాలను ఉదాహరణల ద్వారా వివరించండి.

   ......................................................................................................

   ......................................................................................................

   ......................................................................................................

2. మహారాష్ట్రలోని సమాజ భాగస్వామ్య విద్యాకృషిని తెలియజేయండి. ఇతర రాష్ట్రాలలోని అదనపు సమాచారాన్ని సేకరించండి.

   ......................................................................................................

   ......................................................................................................

   ......................................................................................................

**సమాజ భాగస్వామ్యం ద్వారా ఏర్పడగలిగే ఆవశ్యక అంశాలు**



**SSA/RTEలోని సమాజ భాగస్వామ్య నియత నిర్మాణాలు :**

దేశంలోని ప్రతి రాష్ట్రం గ్రామ విద్యాకమిటీ, పాఠశాల నిర్వహణా కమిటీలను ఏర్పాటు చేసి వివిధమైన పేర్లతో వాటిని నడుపుతున్న విషయం మీకు తెలిసిందే. కాని కమిటీల అధికారాలు, బాధ్యతలు ఒకే స్వభావాన్ని కల్గి ఉంటాయి. ఈ కమిటీల నిర్మాణం, విధులను గురించి క్రింద చర్చిద్దాం.

## 4.5 గ్రామ విద్యా కమిటీలు (VECs)

గ్రామ విద్యాకమిటీలకు డ్రాపవుట్లు, నమోదుకాని పిల్లలను గుర్తించే ముఖ్యపాత్రను ఇచ్చారు. VECల ఆధ్వర్యంలో జరిగిన సర్వే ఆధారంగా పాఠశాల ఒక రిజిస్టర్‌ను తయారుచేస్తుంది. ఇందులో పాఠశాలకు రాని పిల్లల జాబితా ఉంటుంది. వారికి పాఠశాల సౌకర్యాన్ని ఇవ్వడం జరుగుతుంది.

గ్రామ విద్యాకమిటీలు క్రింది ముఖ్య విధులను నిర్వర్తిస్తాయి.

- నమోదు కార్యక్రమాలు, అవగాహన ప్రచారాలు, పిల్లల ఉత్సవాలు, తల్లీ కూతుర్ల మేళా, యువతుల మేళా వంటివి నిర్వహించి ఎలిమెంటరీ విద్యపై అవగాహన కల్పించడం
- భవన నిర్మాణ పనులలో VEC ప్రధాన పాత్ర పోషిస్తుంది. వస్తువుల కొనుగోలు, పని పర్యవేక్షణ.
- నమోదు, హాజరు, నిలుపుదల, అభ్యసనా పురోగతులను నిత్యం పర్యవేక్షించడం
- స్టాక్ రిజిస్టర్లు, క్యాష్‌పుస్తకం మొదలైనవి సరిగా తయారుచేయడం. ధనసంబంధిత సహాయాన్ని పాఠశాల అవసరాలకు అనుగుణంగా మంజూరు చేయడం.
- జమ్ము-కాశ్మీరు వంటి కొన్ని రాష్ట్రాలలో VECలు పారాటీచర్ల నియామకాలను నిర్వహిస్తాయి. ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్లు కూడా VECల సూచనల మేరకు జరుగుతాయి.
- పిల్లల హాజరు శాతం, ఉపాధ్యాయుల గైర్హాజరు సమస్యలను పరీక్షిస్తాయి.
- సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించే దిశలో SSA ప్రతి సంవత్సరం చేసే సూక్ష్మ ప్రణాళికలో భాగమైన పాఠశాల/నివాసిత స్థాయి వార్షిక పని ప్రణాళికను తయారుచేసి అమలు చేస్తాయి.
- పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి సహాయపడే ధన/సహాయ/పని సంబంధిత అవసరాలకు వివరాలు అందజేస్తుంది.

**కేస్ అధ్యయనం-6: ఉత్తరప్రదేశ్‌లోని గ్రామ విద్యాకమిటీ**

ప్రతీ గ్రామ పంచాయతీలో ఒక గ్రామ విద్యాకమిటీ (VEC) తప్పనిసరిగా ఉండాలి. గ్రామంలోని అన్ని ప్రాథమిక, జూనియర్ ప్రభుత్వ పాఠశాలలకూ ఒక కమిటీ ఉంటుంది. VECలో 5 గురు సభ్యులు ఉంటారు. గ్రామ ప్రధాన్ కమిటీకి పెద్దగా ఉంటారు. అనుభవజ్ఞులైన ప్రధాన ఉపాధ్యాయులు, ముగ్గురు తల్లిదండ్రులు ఇతర సభ్యులుగా ఉంటారు. పాఠశాల అకౌంటును గ్రామప్రధాన్, ఉపాధ్యాయ సభ్యుడు ఇద్దరు కలిసి నడుపుతారు. ఈ పాఠశాల అకౌంట్‌లో పాఠశాల అభివృద్ధికి సంబంధించిన మరమ్మత్తులు, బోధనాభ్యసన సామగ్రి, దుస్తులు, భవన నిర్మాణ పనులు, తరగతిగదులు, మరుగుదొడ్లు, త్రాగునీరు, కాంట్రాక్టు ఉపాధ్యాయుల వేతనాలు వంటి ధనాన్ని వార్షిక నిధుల రూపంలో జమ చేస్తారు. గ్రామ పంచాయతి అకౌంటులో స్కాలర్‌షిప్‌లు, మధ్యాహ్న భోజన నిధులు జమచేయబడతాయి.

VEC సభ్యులే పాఠశాల, గ్రామ పంచాయితి అంకౌట్లను పర్యవేక్షించి, వాడిన ధనానికి లెక్కలు చూపాలి. నిధుల వాడకానికి, అదనపు డబ్బుకు తమ అనుమతిని ఇవ్వాలి. అకౌంట్ల రికార్డు, కాంట్రాక్టు ఉపాధ్యాయుల (శిక్షా మిత్ర) నియామకాలు కూడా VEC బాధ్యతే. శిక్షా మిత్ర ఉపాధ్యాయుల కాంట్రాక్ట్ 10 నెలలు ఉంటుంది, VEC సభ్యుల ఆమోదంతో కాంట్రాక్ట్‌ను పొడిగించవచ్చు. లేదా 2/3 మెజారిటీతో ఉపాధ్యాయులను కాంట్రాక్ట్ నుండి తొలగించే అధికారం కూడా కల్గిఉంటాయి.



పైన చిత్రంలో ఏం జరుగుతుంది? ఏవిధమైన మీటింగ్ జరుగుతుంది?

**పటం 1:** గ్రామ విద్యాకమిటీ పాత్ర



### కేస్ అధ్యయనం-7: గ్రామ విద్యాకమిటీ పనితీరుపై ఒక సమీక్ష

హర్యానా రాష్ట్రంలోని, జింద్ జిల్లా, నార్వానా గ్రామంలో ఏర్పడిన గ్రామవిద్యా కమిటీ సభ్యులు కమిటీ పనితీరుపై కొన్ని ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తారు. కమిటీ ఏర్పాటు విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు జరిగింది కానీ సమావేశ రికార్డులను పరీక్షించగా సభ్యుల సంతకాలు, వేలిముద్రలు కమిటీ సభ్యులవి కానట్లుగా తేలింది. కమిటీ సభ్యులు ఈ సంతకాలను ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్ళి సేకరించారని ఆరోపించారు. తల్లిదండ్రులను ప్రశ్నించగా, వారెవరికీ గ్రామ విద్యా కమిటీ లక్ష్యాలు లేదా ఏర్పాటుపై ప్రాథమిక సమాచారం కూడా లేదని తెలిసింది. లింగపరమైన అంశాలు కూడా పట్టణ ప్రాంతాల్లో కనిపించాయి. స్థానిక మున్సిపల్ కమిటీకి మహిళా సభ్యురాలు ఉన్నప్పటికీ ఆవిడ బాధ్యతలన్నీ భర్త నెరవేర్చినట్లుగా తెలిసింది. ఈ సభ్యురాలు కూడా గ్రామ విద్యా కమిటీ ఏర్పాటు పట్ల ఏమీ చెప్పలేకపోయారు (వారి సంతకం రికార్డులో ఉన్నప్పటికీ) – "నా భర్తను అడగండి వారే అన్నీ విషయాలు మాట్లాడతారు. నేను సంతకం మాత్రం చేస్తాను" అని చెప్పడం జరిగింది. ఇటువంటి నేపథ్యంలో కమిటీల నుండి ఏం ఆశించగలం?

– కమలేష్ నార్వానా, పిహెచ్.డి విద్యార్థి, సెంటర్ ఫర్ హిస్టారికల్ స్టడీస్, జె.ఎన్.యు.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 6**

1. విద్యా హక్కు చట్టాన్ని అమలుపరచడంలో గ్రామ విద్యా కమిటీ బాధ్యతలను గురించి వివరించండి.

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

2. మీ గ్రామం / వార్డులో గ్రామ/ వార్డు విద్యా కమిటీ ఏర్పాటు జరిగిందా లేదా తెలుసుకోండి.

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

## కృత్యం-1

1. మీ గ్రామ విద్యా కమిటీని సందర్శించి వారి సమావేశాన్ని పరిశీలించండి.
2. సమావేశాలు ఎంత తరచుగా జరుగుతాయో తెలుసుకోండి.
3. సమావేశ రికార్డులను పరిశీలించి అందులో రాసిన నిర్ణయాలపై అమలు తీరును పరీక్షించండి.

## 4.6 పాఠశాల నిర్వహణ కమిటీలు (SMC)/తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కమిటీలు

కర్ణాటక, మధ్యప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాల్లో పాఠశాల నిర్వహణ కమిటీలు, పాఠశాల అభివృద్ధి, పర్యవేక్షణ కమిటీ (SDMC)గా పిలవబడుతున్నాయి. విద్యలో జవాబుదారీతనాన్ని, సమాజ వాటాదారుతనాన్ని పెంచడానికి ఈ కమిటీలు ఉపయోగపడుతున్నాయి.

### SMCల కూర్పు

RTE ప్రకారం SMCలో 3/4 అంటే 75% సభ్యులు తల్లిదండ్రులు/సంరక్షకులు ఉండాలి. అందులో 50% మహిళలై ఉండాలి. అంతేకాక గ్రామ జనాభాలో బలహీన వర్గాల ప్రాతినిధ్యాన్ని అనుసరించి, ఆ కమిటీలో వారి ప్రాతినిధ్యం ప్రతిబింబించాలి.

మిగిలిన 1/4 అంటే 25%లో 1/3 స్థానిక అధికారులు, 1/3 పాఠశాల ఉపాధ్యాయులు, 1/3 విద్యావేత్తలు, విద్యార్థులు ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి.

### 4.6.1 SMC/PTA ల కీలక బాధ్యతలు

- RTE నిబంధనలకు మేరా పాఠశాల అభివృద్ధి ప్రణాళిక SDP తయారీ
- SDP ని అమలు చేయడంలో సహాయం, పర్యవేక్షణ
- ఆర్థిక, నిర్వహణా, విద్యా ప్రగతిపై పర్యవేక్షణ
- నిత్యం ఉపాధ్యాయుల హాజరు, క్రమశిక్షణను పర్యవేక్షించడం.
- ప్రాథమిక ప్రధానోపాధ్యాయులకు సెలవును ఇవ్వడం.
- పనికిరాని వస్తు సామగ్రిని వేలం వేయడం తద్వారా వచ్చిన డబ్బుని పాఠశాల విద్యానిధికి జమ చేయడం.
- పిల్లలను పాఠశాలలో నమోదు చేసి, బ్రిడ్జి కోర్సులు నిర్వహించడం.
- నిర్మాణ పనులను పర్యవేక్షించడం
- తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతి నిత్యం పంపేలా ప్రోత్సహించడం.
- వివిధ విషయాలలో పిల్లల సాధన వృద్ధిని పరీక్షించడం.
- విద్యా, పాలన, ఆర్థిక విషయాల పాఠశాల కృత్యాలను సమీక్షించి పర్యవేక్షించడం.
- ప్రభుత్వం విద్యార్థులకు అందజేసే ప్రోత్సాహకాలను వారికి చేరేలా చూడడం.
- నిధుల అందుబాటు, వినియోగాన్ని సక్రమంగా పర్యవేక్షించడం.
- విద్యా సమాచారాన్ని తయారుచేసి కొనసాగేలా ఏర్పాటు చేయడం.

నోట్స్

క్రింది ఉదాహరణలో ఏవిధంగా SMC సభ్యులు విద్యుత్ సరఫరా మరమ్మత్తును ఒత్తిడి ద్వారా చేయించారో తెలుసుకుందాం.

**కేస్ అధ్యయనం – 8: విజయవంతమైన ప్రచారం, నుపాడా, ఒడిషా**

బోడెన్ బ్లాక్‌లోని కమలామల్ పాఠశాలలో ప్రహరీలోపల ఉన్న 1100కెవి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వల్ల పిల్లలు, టీచర్లు చిన్నపాటి ప్రమాదాలకు గురయ్యేవారు. పాఠశాల అభివృద్ధి ప్రణాళిక శిక్షణ పొందిన SMC సభ్యులు తమ సమస్యను మరింత ప్రభావవంతంగా కలెక్టరు, జిల్లా విద్యాధికారుల ముందు తీసుకువెళ్ళి పరిష్కారాన్ని కోరేవారు. సమస్య గురించి చాలా సార్లు అధికారులకు చెప్పి దాదాపు ఒక మాసంలోపే పరిష్కరించేవారు. జిల్లా విద్యాధికారి ఒక ఇంజనీర్‌ను నియమించి, సమస్యను పరిష్కరించడానికి రూ. 1,00,000ను ట్రాన్స్‌ఫార్మర్‌ను స్థానమార్పిడి చేయటానికి కేటాయించారు.

**దయారామ్**

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 7**

1. SMC విధులను వివరించండి.

..............................................................................................

..............................................................................................

..............................................................................................

2. మీ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల్లో PTAలు ఉన్నాయా లేదా తెలుసుకోండి.

..............................................................................................

..............................................................................................

..............................................................................................

3. SMC లు ఉంటే సమావేశాలు ఏర్పాటు చేస్తారా?

సంవత్సరానికి ఎన్నిమార్లు సమావేశాలు నిర్వహిస్తారు?

పాఠశాలలో SMC సమావేశాల రికార్డులు చూసి తెలుసుకోండి.

..............................................................................................

..............................................................................................

..............................................................................................

## 4.7 వివిధ రాష్ట్రాల్లో సమాజ భాగస్వామ్యం కోసం చేపట్టిన చర్యలు

(UEE) సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించడానికి వివిధ రాష్ట్రాలలో సమాజసభ్యులు తమ వంతుకృషిని, భాగస్వామ్యాన్ని ఏవిధంగా అందించారో తెలిపే ఉదాహరణలను క్రింద ఇవ్వడం జరిగింది.

**ఆంధ్రప్రదేశ్ (సమైక్య)**

- బాలికల వివిధ అవసరాలకు ఉపయోగపడే బాలమిత్ర కేంద్రాల ఏర్పాటు. ఇందులో ఉపాధ్యాయులను తీసుకోవడంలో, పర్యవేక్షణ, ఉపాధ్యాయుల వేతన ఏర్పాటు వంటి అంశాలలో తల్లిదండ్రులు బాధ్యత వహించారు.

**అస్సాం**

- పాఠశాల అవసరానికి తగినట్లు ఉపాధ్యాయుల ప్రత్యామ్నాయ ఏర్పాటు
- ప్రత్యేక అవసరాలు గల పిల్లలను పాఠశాలలో చేర్చేట్లుగా వారి తల్లిదండ్రులకు ప్రేరణ కల్పించడం.
- పాఠశాల అభివృద్ధికి నిధుల సమీకరణ

**బీహార్**

- నిత్యం పాఠశాలకు హాజరయ్యే పిల్లలకు ఇచ్చే బహుమతుల పర్యవేక్షణ
- భవన నిర్మాణ పనిలో తక్కువ నిధులతో చేసే సాంకేతికతను ఉపయోగించడం.

**దాదర్, నగర్ హవేలీ**

- త్రాగునీటి వసతి కల్పించడం
- శాలాప్రవేశ్ ఉత్సవ్ (నమోదుకై ఏర్పాటు)

**గుజరాత్**

- అంగన్‌వాడీ, సఖి, సహయోగిని కమిటీ సభ్యుల ద్వారా శిశురక్షణ కేంద్రాల నిర్వహణ. వీరు కేంద్రాల నిర్వహణ, స్థానిక వనరుల సమీకరణను పర్యవేక్షిస్తారు.
- ప్రత్యామ్నాయ పాఠశాల వ్యవస్థలో పిల్లలకు కూర్చునే చాపలు, పుస్తకాలు, నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, తినుబండారాలు వంటి వాటిని ఏర్పాటు చేయడం.

**హర్యానా**

- సమాజ సభ్యులు పిల్లల హాజరు, ఉపాధ్యాయుల హాజరును పర్యవేక్షిస్తారు.
- ప్రభుత్వ సదుపాయాలు అందవలసిన వారికి చేరాయా లేదా అన్నది పర్యవేక్షిస్తారు.

నోట్స్

**హిమాచల్ ప్రదేశ్**

- మధ్యాహ్న భోజన పథకంలో భోజన నాణ్యతను, నిత్యం పంపిణీని సమాజ సభ్యులు పర్యవేక్షిస్తారు.

**జార్ఖండ్**

- గ్రామ విద్యాకమిటీ సభ్యులు, పాఠశాల నిర్వహణా కమిటీని ఉపాధ్యాయుల హాజరును, విద్యార్థుల హాజరును, నిర్మాణ పనులను, బాలికా నమోదు, పాఠశాలకు రాని పిల్లల జాబితా, ఉపాధ్యాయ నియామకం వంటి కార్యక్రమాల్లో పాల్గొంటారు.
- PTA సభ్యులు సమావేశాలు తరచుగా నిర్వహించి పిల్లల సమస్య, ప్రగతిని పర్యవేక్షిస్తారు.
- ప్రతి మూడు నెలలకు ఆమ్‌సభ (ప్రజా సమావేశం) నిర్వహించి ప్రజా ఆడిట్ చేయడం.
- రెగ్యులర్ ఉపాధ్యాయులు లేనప్పుడు, స్థానిక ఉపాధ్యాయులను నియమించి పాఠశాలను నడిపించడం.
- విద్యార్థులలో పరస్పరం సమాచార ప్రసారం జరగడానికి విద్యార్థుల క్యాబినెట్ నిర్వహిస్తారు.
- ప్రత్యేక అవసరాలుగల పిల్లలను గుర్తించి పాఠశాలలో నమోదుచేయడం

**కర్ణాటక**

- మహిళాసమాఖ్య ద్వారా నెలకొల్పబడిన బాలవాడీ కేంద్రాలు తిరిగి ఎటువంటి ఆర్థిక సాయం లేకుండా కేవలం మహిళా సంఘాల సభ్యుల ద్వారా నడుపబడుతున్నాయి. ఈ సంఘ మహిళా సభ్యులు పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చేర్చడంలో క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు.

**మధ్యప్రదేశ్**

- విద్యలో నాణ్యత, సమానతలను సమాజ భాగస్వామ్యం ద్వారా తీసుకురావడానికి జనశిక్షణా అధియానం చట్టం 2002ను ప్రవేశపెట్టారు.
- గ్రామ విద్యాకమిటీ రిజిస్టర్ సమాచారాన్ని సేకరించడం. పట్టణ మురికివాడల్లోని మానవ అభివృద్ధి కేంద్రం, ఆవాస రహిత బ్రిడ్జి కార్యక్రమం, శిశు శిక్షణ కేంద్రాలలో స్వచ్ఛంద సేవకుల నియామకం.

**మణిపూర్**

- EGS/AIE కేంద్రాలలో విద్యావాలంటీర్ల నియమకం

**మిజోరాం**

- ఆవాసిత ప్రణాళిక తయారీ

నోట్స్

- గ్రామ విద్యా రిజిస్టర్‌ల నిర్వహణ

**నాగాలాండ్**

"పనికి వేతనం" సూత్రం ఆధారంగా ఉపాధ్యాయులకు వేతన చెల్లింపు

**ఒరిస్సా**

- పాఠశాలలో విద్యార్థుల నిత్యహాజరు కోసం తల్లిదండ్రులను సమన్వయపరచడం
- బాలికల నమోదుకై ప్రయత్నాలు
- పాఠశాలలో లేని పిల్లల గుర్తింపు, నమోదు
- పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత మూలంగా టెంపరరీ ఉపాధ్యాయుల నియామకం.

**రాజస్థాన్**

- సమాజ సభ్యులు పిల్లల హాజరును నిత్యం పర్యవేక్షించడం, ప్రతి గ్రామ పంచాయతిలో "చైల్డ్ ట్రాకింగ్" రిజిస్టర్ ద్వారా ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తారు.
- జైపూర్‌లోని భులేదా గ్రామపంచాయతి పాఠశాలలో మరుగుదొడ్డి నిర్మాణం చేయకపోయినా చేసినట్లు ఆఫీస్ రికార్డులో ఉన్న అంశాన్ని, పర్యవేక్షణ కమిటీ గమనించి, సరిచేయడం జరిగింది.
- భూతేదా అనే గ్రామంలోనే ప్రాథమికోన్నత పాఠశాలకు హాజరుకాని ఇద్దరు ఉపాధ్యాయులను గ్రామంలోని సభ్యుల సమ్మతితో తొలగించడం జరిగింది.

**పశ్చిమ బెంగాల్ :**

- పాఠశాల కమిటీ పరిధిలో గల పూర్వప్రాథమిక, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యా ప్రణాళిక తయారీ.
- 6 – 14 సం॥ల వయస్సులో ఉన్న పిల్లల సూక్ష్మస్థాయి సమాచార సేకరణ
- ద్రవ్యసంబంధిత పుస్తకాల నిర్వహణ

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 8**

1. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న సమాజ భాగస్వామ్య కార్యక్రమాల పట్టిక తయారుచేయండి.

.............................................................................................

.............................................................................................

.............................................................................................

2. పిల్లల విద్యకై సమాజ భాగస్వామ్యం మీ నివాస ప్రాంతంలో ఎలా జరుగుతుందో తెలుసుకోండి.

..............................................................................................

..............................................................................................

..............................................................................................

3. మీ ప్రాంతంలో ఏ ఏ పాఠశాలలో సమాజ భాగస్వామ్య అవసరం ఉందో గుర్తించండి.

..............................................................................................

..............................................................................................

..............................................................................................

## 4.8 సారాంశం

ఈ విభాగం ద్వారా సమాజ భాగస్వామ్యం, విద్య, అభివృద్ధి కార్యక్రమాల్లో ఏ విధంగా క్రియాశీల పాత్ర పోషిస్తుందో తెలుసుకున్నారు. సమాజ వాటాదారుతనం ప్రాంతీయ సమస్యలను గుర్తించడంలో ఉపకరిస్తుంది. ప్రణాళికారచన నుండి విద్యా సమస్యలను అధిగమించే పరిష్కార మార్గాలను, వ్యూహాలను సమాజ సభ్యులు సూచించగలుగుతారు. సర్వశిక్షా అభియాన్ ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ నిర్మాణాల ద్వారా ఎంత చక్కగా ఈ సమాజ భాగస్వామ్యం వివిధ రాష్ట్రాల్లో జరుగుతుందో మీరు ఈ పాఠం ద్వారా తెలుసుకున్నారు. పాఠశాల స్థాయిలో పాఠశాల నిర్వహణ కమిటీ (SMC) తల్లిదండ్రుల సమితి గ్రామస్థాయిలో, మున్సిపాలిటీ స్థాయిలో గ్రామ/వార్డు విద్యా కమిటీలు విద్యాప్రణాళిక, నిర్వహణలను సమర్థవంతంగా చేస్తున్నాయి. తల్లిదండ్రులు, వివిధ గ్రామసభ్యులు ఈ కమిటీల ఆధ్వర్యంలో ఈ నిర్వహణ కొనసాగుతుంది. అంతేకాక RTE చట్టం కూడా సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మనం గమనించాలి. విద్యాహక్కు చట్టం ప్రణాళికా స్థాయి నుండి, నిర్వహణ, పర్యవేక్షణ, పాఠశాల పనితీరు వరకు సమాజం చాలా ముఖ్యమైన పాత్ర వహించాలని స్పష్టంగా సూచించింది. ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో సమాజంతో కలిసి పనిచేసినపుడు విద్య నాణ్యత పెరుగుతుంది.

## 4.9 మీ ప్రగతిని సమీక్షించుకోండి – సమాధానాలు

**1. మీ ప్రగతిని సమీక్షించుకోండి – 1**

1. నియత, యాదృచ్ఛిక
2. యాదృచ్ఛిక
3. నియత
4. కృత్యాలు

నోట్స్

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 2**

1. 2001
2. SSA లక్ష్యం, సార్వత్రిక ప్రాథమిక విద్యను, నమోదు, భాగస్వామ్యం, విద్యానాణ్యతలను పెంచడం ద్వారా సాధించడం. లింగ, సామాజిక తారతమ్యాలను తగ్గించే దిశగా లక్ష్యసాధన చేస్తుంది.
3. ఈ కార్యక్రమం కొత్త పాఠశాలలను తెరచి, పాత పాఠశాలలను వృద్ధిచేయడంలో తోడ్పడుతుంది. కొత్త తరగతి గదుల నిర్మాణం, ఉపాధ్యాయ నియామకం, మధ్యాహ్న భోజన పథకం, పాఠ్యపుస్తకాల పంపిణీ వంటి ప్రోత్సాహకాలను పిల్లలకు చేర్చి వారి ప్రమాణాలు పెంచడం. ఉపాధ్యాయులకు వృత్త్యంతర శిక్షణా కార్యక్రమాన్ని నాణ్యత పెంచడానికై ఇవ్వడం.
4. పాఠశాల స్థాయిలో SMC, PTA లను ప్రతిపాదించడం. గ్రామస్థాయిలో, మున్సిపాలిటీ స్థాయిలు గ్రామ విద్యాకమిటి, వార్డు విద్యా కమిటీలను ప్రారంభించడం.
5. RTE 1.3.1 చదవండి

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 3**

1. సమాజ భాగస్వామ్య ఆవశ్యకత - 1.3.3 ను చదవండి

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 4**

1. సమాజం ఒక ఒత్తిడి సమూహంలా పనిచేయగలదు. విద్యాసమస్యలైన నమోదుకాని పిల్లలు, కారణాలు, డ్రాపవుట్ మొదలైన వాటిని అధిగమించవచ్చు. ఔపయోగిక విద్యాప్రణాళిక తయారీ, అభ్యసనా సామగ్రి సేకరణ, ఆర్థిక, మానవ వనరుల సమీకరణంలో క్రియాశీలక పాత్ర పోషించవచ్చు. 1.3.4ను చదవండి.
2. సమాజం పాల్గొనే కృత్యాలు - 1.4

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 5**

1.

2.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 6**

1. గ్రామ విద్యాకమిటీ - 1.5ను చదవండి

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 7**

1. SMC విధులు - 1.6.1 ను చదవండి

నోట్స్

**మీ ప్రగతి సమీక్షించుకోండి - 8**

1. **సమాజ భాగస్వామ్యంలో చేసే కృత్యాలు :** మేళాలు/ప్రచారాలు నిర్వహించడం. నమోదుకై ప్రచారాలు, అవగాహనా కార్యక్రమాలు, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించడం. పిల్లలను పాఠశాలకు పంపడానికి తల్లిదండ్రులకు ప్రేరణ కల్పించడం. పాఠశాలలో భవన నిర్మాణ పనుల పర్యవేక్షణ. అంటే మరుగుదొడ్ల నిర్మాణం, నీటి వసతి కల్పించడం, ఆవాస ప్రణాళిక తయారీ, తద్వారా పాఠశాలకు వచ్చే పిల్లలు, పాఠశాలల సంఖ్య, అందుబాటు, ఎన్ని పాఠశాలలు కావాలో వాటి సంఖ్య, ఉపాధ్యాయుల అవసరం మొదలైన సమాచారాన్ని సేకరించడం. ఉపాధ్యాయుల హాజరుపై నిఘా, పిల్లల హాజరు పర్యవేక్షణ, పాఠ్యపుస్తకాల, యూనిఫారమ్‌ల పంపిణీ నిర్వహణ, మధ్యాహ్న భోజన పర్యవేక్షణ వంటివి. లెక్కల తనిఖీ, విద్యావాలంటీర్లను బ్రిడ్జి కోర్సులకై నియమించడం.

## 4.9 సంప్రదింపు గ్రంథాలు

Bjork, Christopher ed. (2006) Educational Decentralisation: Asian Experiences and Conceptual Contributions, Springer, Netherland.

Darak G. Kishor, (2008) Community Participation as Resource in Elementary Education, Paper presented at National Seminar on Community and SchoolLinkages: Principles and Practices (March 17-19, 2008), NUEPA, New Delhi.

Dayaram (2011) School Management Committee and the Right to education Act 2009- Resource material for SMC Training, American India Foundation

Gaysu R.Arvind (2008) Locating Community in School Education: Emerging Perspectives and Practices to Empowered Participatory Governance, Paper presented at National Seminar on Community and School Linkages: Principles and Practices (March 17-19, 2008), NUEPA, New Delhi.

Government of India(undated) Sarva Shiksha Abhiyan- Framework for Implementation. Ministry of HRD, Department of Elementary Education and Literacy, New Delhi.

Govinda. R & Diwan Rashmi (2003) Community Participation and Empowerment in Primary Education, Sage Publications, New Delhi.

Grant A. Carl (1979) Community Participation in Education, Allyn and Bacon, USA

Jayaram, N, (2008) School-Community Relations in India: Some Theoretical and Methodological Considerations, Paper presented at National Seminar on Community and School Linkages: Principles and

Practices (March 17-19, 2008), NUEPA, New Delhi.

Kantha V. Vinay & Daisy Narain (2003) Dynamics of Community Mobilisation in Govinda. R & Diwan Rashmi Community Participation and Empowerment in Primary Education, Sage Publications, New Delhi.

Govt. of India (2011) Sarva Shiksha Abhiyan: framework for Implementation(based on the RTE 2009), Ministry of Human Resource Development, Department of school education and Literacy

Khanna Kailash (2007) Evolution of Policies in India in Mukhopadhyay Marmar & Madhu Parhar (ed) Education in India, Shipra, New Delhi.

Mitsue Uemura(1999) Community Participation in Education: What do we know? The World Bank.

Meenai Zubair(2008) Participatory Community Work, Concept Publishing Company, New Delhi.

Pailwar, Veena K.& Mahajan Vandana (2005) Janshala in Jharkhand: An Experiment with Community Invovement in Education, International Education Journal, 2005, 6(3), 373-385.j

Pokhriyal H.C(2008) Communitisation of School Education : Reflections from the Field Paper presented at National Seminar on Community and School Linkages: Principles and Practices (March 17-19, 2008), NUEPA, New Delhi

Priyanka Pandey, Sangeeta Goyal, Venkatesh Sundararaman (2008) Community Participation in Public Schools:The Impact of Information Campaigns in Three Indian State , Policy Research Working Paper 4776, The World Bank, South Asia Region, Human Development Department

Ramachandran Vimala (2003) Community Participation and Empowerment in Primary Education: Discussion of Experiences from Rajasthan in Govinda.

R & Diwan Rashmi Community Participation and Empowerment in Primary Education, Sage Publications New Delhi.

Tharakan P.K. Michael(undated) Community Participation in School Education: Experiments and Experiences under People's Planning campaign in Kerala http://decwatch.org/files/icdd/021.pdf

Vasavi A.R(2008) Concepts and Realities of Community in Elementary Education, Paper presented at National Seminar on Community and School Linkages: Principles and Practices (March 17-19, 2008), NUEPA, New Delhi.

నోట్స్

## 4.10 అభ్యసన కృత్యాలు

1. విద్యలో సమాజ భాగస్వామ్య వివిధ రూపాలను చర్చించండి.
2. విద్యాహక్కు చట్టం 2009 ముఖ్య అంశాలను చర్చించండి.
3. గ్రామ విద్యాకమిటీ (VEC) ముఖ్య విధులను రాయండి.
4. పాఠశాల నిర్వహణా కమిటీ నిర్మాణాన్ని చర్చించండి.